జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 2 | మే. 2025 | పేజీలు 7

## వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి
- గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి
- రఘునాధపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

6 లో





# మార్పునకు నాంది భూ భారతి

- మంత్రి పొంగులేటి
- విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూ భారతి
- నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తి
- భూ సమస్యలపై 11,630 దరఖాస్తుల స్వీకరణ
- 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు

– మిగతా 3లో

## ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

- ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్
- నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల
- అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం
- రూ. 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం
- క్రీడా సదుపాయాలు దిశగా తుమ్మల అడుగులు
- జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానున్న ఖమ్మం
- ఖమ్మం యువత,క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు

5 లో





- 4న మధ్యాహ్నం 2గంటల నుంచి నిర్వహణ
- ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- 2,739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం
- అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు

– మిగతా 2లో

# మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం : గుమ్మడి సందీప్



**కారేపల్లి, మే1, ప్రజా జ్యోతి :** పాలకవర్గాల దమనకాండతో చికాగో కార్మిక వర్గం చిందించిన రక్తం, విధించిన ఉరిశిక్షను సైతం లెక్క చేయకుండా పోరాడి సాధించిన ఎనిమిది గంటలకు పని దినంను కాపాడుకోవడం కోసం వారిచ్చిన స్ఫూర్తితో పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వి రాకేష్, గుగులోతు తేజ నాయక్ లు పిలుపునిచ్చారు. గురువారం 139వ మేడే సందర్భంగా సింగరేణి మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో కారేపల్లి, టేకులగూడెం, తొడితల గూడెం, పంతులు నాయక్ తండ, పోలంపల్లి, మాదారం, ఉసిరికాయపల్లి, చిన్నమనంపల్లి, గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ జండాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వర్గం ఎలాంటి సామాజిక భద్రత లేదని మరోపక్క కార్పొరేట్ శక్తులకు 15 లక్షల కోట్ల రాయితీలుగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగిస్తున్నారని విదేశీ పెట్టుబడులకు గేట్లు బార్ల తెరిసారని వారు విమర్శించారు. మరోపక్క పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు పై కోత విధిస్తున్నారని వారు విమర్శించారు. అన్ని రకాల అసంఘటిత కార్మికులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విద్యార్థి యువజన మహిళ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ టి యు సి ఐ మండలం నాయకులు బిక్కసాని భాస్కర్, వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు, పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, బాలు రంగ్య, వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీను, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మోహన్ ను సన్మానించిన నేస్తం టీమ్

**కూసుమంచి, మే 1 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నా మోహన్ ను నేస్తం వెల్ఫేర్ సోసైటీ టీమ్ ఘనంగా సన్మానించింది. గురువారం తన పుట్టిన రోజు ను పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలోని తన నివాసానికి వెళ్లిన నేస్తం టీమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేస్తం వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు చిలకల నాగార్జున మాట్లాడుతూ కూసుమంచి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పనిచేసిన సమయంలో అద్భుతంగా డెవలప్ చేసి ప్రజల మన్ననలను పొందారని అన్నారు. కూసుమంచి శివాలయం చైర్మన్ గా పని చేస్తూ శివాలయాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే తత్వం మోహన్ ది అని ఆయన ఇలాంటి మరిన్ని పుట్టిన రోజు వేడుకలను చేసుకోవాలని, సుఖసంతోషాలతో అయూరారోగ్యాలతో జీవించా



లని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం వెల్ఫేర్ సోసైటీ గౌరవ సభ్యులు పెంద్ర అంజయ్య, కరాటే శివ, గోపి మదు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)



రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు https://neet.nta.nic.in పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 22 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ప్రముఖ కంపెనీ ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ కు తమ కళాశాలకు చెందిన 22 మంది విద్యా ర్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించగలిగారని తెలి పారు. విద్యార్థులు విలువలతో కలిగిన క్రమ శిక్షణతో పని చేయాలని దిశానిర్దేశం చేసారు. హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగ నడపబడుతున్న ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్కు ఫుల్ స్టాక్ డెవలపర్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్కు సంబంధించిన ఉద్యోగాలను బుధవారం నిర్వహించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్స్ ద్వారా ఎంపి కలు నిర్వహించగా ఈ.సి.ఈ., సి.ఎస్.ఈ. కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు నెలల పాటు శిక్షణను అందిస్తారని, తదనంతరం వార్షిక ఆధాయంగా 3 నుండి 6 లక్షల వరకు అందుకుంటారని తెలిపారు. జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్వేర్ టెస్టింగ్కు అంతర్జాతీయంగ ఆధరణ ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. సాఫ్ట్వేర్ క్వాలిటీ టెస్టింగ్లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని ఎంపికైన విద్యా ర్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలి పారు. సి.ఎస్.ఈ. నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్ గా మరియు ఈ.సి.ఈ నుండి 5 మంది విద్యార్థులు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్గా ఎంపికవడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధిం చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవల ప్మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్ మరియు హెచ్.ఆర్ శిల్ప తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీని వాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు



**కల్లూరు, మే 1 (ప్రజా జ్యోతి) :** రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎర్ర జెండాల రెపరెపల నడుమ కార్మిక సంఘాలు 139 వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణ చేపట్టారు.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని అన్నారు.కార్మిక సంఘాల నాయకులు రక్త తర్పణ,జైలుకెళ్లి హింసించబడి,పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని అవి అమలు అయితే కార్మికులు రోడ్డున పడి అడుక్కునే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్డ్ అయిన తర్వాత 9 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెనుకకు తీసుకోవాలని,నాలుగు లేబర్ కోడ్ లు రద్దుచేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ కార్యదర్శి సీతారాములు,సత్యం,మంగన్న, పరిమళ,మాల్యాద్రి,పున్నయ్య కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం...

### సంస్థ డీఈఈ (టెక్నికల్) చిన్న బాబురావు

**నేలకొండపల్లి, మే 1 (ప్రజా జ్యోతి) :** విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు విద్యుత్ సంస్థ డీఈఈ (టెక్నికల్) వి.చిన్నబాబురావు పేర్కొన్నారు. మండలం లోని నాచేపల్లి లో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం పోస్టర్ ను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయంలో వినియోగదారులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతులు పొలాల వద్ద విద్యుత్ తీగలు, ట్రాన్స్ ఫార్మర్స్, మోటార్లు వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్వీస్ డ్యామేజ్ అవుతాయి కాబట్టి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. ఫ్యూజ్లు పోతే రైతులు స్వయంగా వేసుకునే సహాసం చేయవద్దని సూచించారు. తమ సిబ్బందికి తెలియజేస్తే -ఏర్పాటు చేస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే 1912 టోల్ ఫ్రీ కు సమాచారం అందించాలని సూచించారు. జంతువులను వేటాడేందుకు.పొలాలకు విద్యుత్ ను వినియోగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మరి కొంత మంది చేపల వేట కోసం విద్యుత్ ను వాడుతున్నారని అన్నారు. విద్యుత్ సిబ్బంది కూడ ఎల్.సీ. సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జీరో యాక్సిడెంట్ ధ్యేయంగా పని చేయాలని సూచించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాలలో వినియోగదారులు, రైతులను చైతన్యం చేసే విధంగా అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఈ కె.రామారావు, అబ్దుల్ ఖదీర్, సబ్ ఇంజనీర్ రమేష్, హనుమంతరావు, ఎస్.వెంకటేశ్వరరావు, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్పుకు నాంది భూ భారతి

**(మొదటి పేజీ తరువాయి..)**

45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు. లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.మార్పుకు నాంది : మంత్రి పొంగులేటిలి "గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణితో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళ ముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం. చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్దాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## జశ్వికి ఎమ్మెల్యే మట్టా అభినందనలు

**సత్తుపల్లి, మే 1 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన నేరేటి సుధాకర్,లక్ష్మీ దంపతుల కుమార్తె జశ్వి ఇంటర్ పరీక్ష ఫలితాలు లో993 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్ర స్టేట్ నాలుగో ర్యాంక్ ని కైవసం చేసుకోవడంతో, గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమెకు మిఠాయి తినిపించి, ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదివే మంచి ఆస్తి అని,దానిని ఎవరూ పంచుకోలేరు అని, జ్ఞానంతోనే ఏదైనా సాధించుకోవచ్చని కొంత ఆర్థిక సహాయాన్ని ఆమెకు అందజేశారు. ఉన్నతమైన చదువులు చదువుకొని, తల్లి దండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.



# పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..





**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి.

ఇంతకీ విషయమేమిటంటే.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా? మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# కార్మికుల పోరాటం, శౌర్యానికి ప్రతీక మేడే

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్

**నేలకొండపల్లి, మే 1 ప్రజా జ్యోతి :** కార్మికవర్గ అస్థిత్వానకి సాగిన వీరోచిన పోరాటాలు, త్యాగాలతో పునీతమైన కార్మిక సమరాల శౌర్య పతకమే మేడే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా అరుణ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...... కార్మికవర్గం జరిపిన పోరాటాల ఫలితంగా దేశంలో 44కార్మిక చట్టాలు రుపొందించబడ్డాయన్నారు. మే డే స్ఫూర్తి తో మరో పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు మారిశెట్టి వేంకటేశ్వరరావు, పాల్తియా శ్రీనివాస్ రావు, కౌన్సిల్ సభ్యులు రాయల మాధవరావు,కాశబోయిన అయోధ్య, పాలపాటి అశోక్,క్రిష్ణ, చావా గణపతి, వల్లలా కృష్ణ, పొలంపల్లి నారాయణ, గుగులోతు వేంకటేశ్వర్లు, మేకల బాబు, చేన్నబోయిన మల్లయ్య, సత్తార్.



పుల్లయ్య నేలకొండపల్లి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు.అదే విధంగా సహాయ కార్యదర్శి లు మారిశేట్టి వేంకటేశ్వరరావు, పాల్తియ శ్రీనివాస్ రావు, కర్నాటి కృష్ణయ్య నగర్ లో, మంగాపురం తండా లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల మేడే ఉత్సవాలు

### రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విద్యు త్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటి అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం పట్టణంలో పలుచోట్ల మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. పాల్గొని ప్రసంగించిన ఎం. ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. పలుచోట్ల ర్యాలీ నిర్వహించారు జండా ఆవిష్కరించి సమావేశాలు నిర్వహించినారు దీనిలో అన్ని రకాల కార్మికులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు సత్యనారాయణ రెడ్డి సీతయ్య, కృష్ణమూర్తి గంటా శీను ,గోపిరెడ్డి రామయ్య, రాజశేఖర్ , సత్యనారాయణ ,బూరుగు రవి, ఎల్వి కృష్ణారావు. శ్రీకాంత్, దావూ ద్, నీలా,తదితరులు పాల్గొన్నారు. ట్రాన్స్కో డిస్కొ%శీ% కార్మికుల మేడే జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ ఈ సందర్భంగా కార్మికుల హక్కుల కోసం విద్యుత్ శాఖలో రావలసిన సౌకర్యాల కోస%శీ% దేశవ్యాప్త భారత బందులో విద్యుత్ ఉద్యోగులు పాల్గొనబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేసి, హక్కుల కోసం యూనియన్ లకు అతీతంగా పాల్గొనవలసినదిగా ఉద్యోగ భద్రత కోసం భవిష్యత్తు కోసం కార్మికులంతా ఏకం కావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నొక్కి చెప్పినారు. గురువారం ఖమ్మం లో అనేక సెంటర్లలో ఖమ్మం రీజినల్ కమిటీ టౌన్ డివిజన్ కమిటీ ,రూరల్ డివిజన్ కమిటీ, ఏదు లాపురం సబ్ డివిజన్ కమిటీ కూసుమంచి సబ్ డివిజన్ కమిటీ ,లింగాల కమిటీ మధిర సబ్ డివిజన్, వైరా, సత్తుపల్లి ,ఏనుకూరు అనేక చోట్ల మేడే జెండాలను సిఐటియు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి జండా ఎగరవేసి కార్మికుల హక్కుల కోసం 20 న భారత్ బంద్ కోసం కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు.



# ఎంబీబీఎస్ డిగ్రీ పట్టాను అందుకున్న మాలోత్ చందన

### గ్రాడ్యుయేషన్ ఫంక్షన్ కు హాజరైన ఎమ్మెల్యే దంపతులు

**కారేపల్లి, మే 1, ప్రజా జ్యోతి :** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చిన్న కుమార్తె చందన కడప జిల్లాలో ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ కాలేజీలో ఏబీబీఎస్ పూర్తిచేసి గురువారం డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిదిగా ఎమ్మెల్యే రామదాసు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కుమార్తె ఎంబీబీఎస్ పట్టాను అందుకోవడం చాలా ఆనందంగా ఉంది, తన కూతురు గ్రాడ్యుకేషన్ వేడుక కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే తన ముగ్గురు పిల్లల్లో ఇద్దరు అడ పిల్లల్ని వైద్య వృత్తిలో, తన కొడుకుని ఇంజనీరింగ్‌లో చేర్పించడం జరిగిందన్నారు. తన పెద్ద కూతురు మాలోత్ గాయత్రి ఆయుర్వేదిక్ వైద్యంలో గ్రాడ్యుకేషన్ పూర్తి చేయగా, రెండో కూతురు చందన ఈ రోజు ఎంబిబిఎస్ పూర్తి చేసిందని, తన కుమారుడు మాలోత్ విఘ్నేష్ బీటెక్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వారిని విద్యావంతులను చేయడంలో తన సతీమణి మాలోత్ లలిత కృషి




ఎంతో ఉందని, తాను రాజకీయాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆమె ఎంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అన్నారు. తనతో పాటు తన పిల్లలకు కూడా వైరా నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు శక్తివంచన లేకుండా చేస్తాస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

**నేలకొండపల్లి, మే 1 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఐ ఎన్ టీ సి నాయకులు మామిడి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంగవీటి నాగేశ్వరావు కడియాల నరేష్ బాబు రెడ్డి అంజనీ తదితరులు పాల్గొన్నారు సీఐటీయు, ఏఐటీయూసీ, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ప్రజాపంథా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జెండాలను ఎగురవేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు, వున్నం బ్రహ్మయ్య, నెల్లూరి లీలాప్రసాద్, వెంకటేష్, బాబు, రాజు, ఎల్లయ్య, గోపి



తదితరులు పాల్గొన్నారు. మంగాపురంతండా లో మండల సీపీఐ సహాయ కార్యదర్శి పాల్తీయ శ్రీనివాసరావు ఆధ్వర్యం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మేడే స్ఫూర్తిగా ఉద్యమించాలి

### సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్

**కూసుమంచి, మే 1 (ప్రజా జ్యోతి) :** హక్కుల సాధన కోసం మేడే స్ఫూర్తిగా ప్రతి ఒక్క కార్మికుడు ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో మేడే సందర్భంగా ఆయన ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి కార్మిక సంఘాల పైన కార్మికుల పైన అనేక దాడులు జరుగుతున్నాయని, కార్మిక హక్కులను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ప్రభుత్వ సంస్థలకు కార్పొరేట్ శక్తులకు అమ్మబెడుతున్నాడని ఆరోపించారు .ఇలానే దేశంలో కార్మిక కర్షక లపై వారి హక్కులపై మోడీ సర్కార్ రోజు రోజుకుదాడులు చేస్తూ, వారి హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్క కార్మికుడు, ప్రతి ఒక్క పౌరుడు మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మించాలని దాని ద్వారా కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, ఎడవెల్లి రమణారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మూడు గన్య నాయక్, వివిధ గ్రామాల కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోటరీ నగర్ లో మామిడి పండ్ల రైతు బజార్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా, పట్టణవాసులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులో ఉంచడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఉద్యాన శాఖ మరియు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ నగర్ నందు మామిడి రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మామిడి రైతు బజార్లో ఉత్సాహవంతులైన ఆదర్శ రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి అనగా సహజ సిద్ధంగా రైపనింగ్ చాంబర్లో మాగించిన పండ్లను విక్రయించడానికి అందుబాటులో ఉంచారు. గురువారం మామిడి మార్కెట్ లో బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు అందుబాటులో ఉన్నవి. ప్రతి రోజు ఉద్యాన అధికారుల పర్యవేక్షణ లో నిర్వహించబడుతుంది. కనుక ప్రజలు వీధి వ్యాపారుల ప్రాంగణం, రోటరీ నగర్ నందు ఏర్పాటు చేసిన మామిడి రైతు బజార్లో కార్బైడ్ రహిత మామిడి పండ్లు కొనుగోలు చేయగలరని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ కి లాప్టాప్ వితరణ

### ఆవిష్కరించిన ప్రభుత్వ వైద్యులు నవ్యకాంత్



**కల్లూరు, మే 1 (ప్రజా జ్యోతి) :** స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు ఆఫీస్ నందు గురువారం కల్లూరు ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్యకాంత్ చేతులు మీదుగా లాప్టాప్ ఆవిష్కరణ చేశారు. ఈ లాప్టాప్ ను ఆఫీస్ అవసరాల నిమిత్తం అమెరికా దాతలు బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు జిల్లా వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయి, ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, ప్రతినిధి వరకా రామారావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన నాగరాజు మాట్లాడుతూ ఈ స్ఫూర్తి ఫౌండేషన్ మన కల్లూరు ప్రాంతంలో ఉండటం పేద విద్యార్థుల పాలిట వరంగా భావిస్తున్నాను. ఈ సేవలు మున్ముందు మరెన్నో కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు. వరకా రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలన్ని జరగటానికి కారకులై ముందుండి నడిపించిన శ్రీవ్యాల్ కి, ధాతలకు స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు నుండి హృదయ పూర్వక అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బీవీ పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయులు బర్తడే వేడుకలు



**నేలకొండపల్లి, మే 1 ప్రజా జ్యోతి :** పాలేరు డివిజన్ సీనియర్ పాత్రికేయులు గొలుసు ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, ఎస్. నరసింహారావు, గంజికుంట్ల వెంకన్న, మల్లేల ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, ఎస్.అరుణకుమార్, రామచంద్రరావు, వివిధ పార్టీల కులు బచ్చలకూరి నాగరాజు. నున్నా ఉదయ్, సత్తార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పసుమర్తి పుట్టినరోజు వేడుకలు

**కల్లూరు, మే 1 (ప్రజా జ్యోతి) :** ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పరితపించే ప్రజానాయకుడు కల్లూరు ముద్దుబిడ్డ జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు జన్మదిన వేడుకలు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, పసుమర్తి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా కల్లూరు పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం తర్వాత అభిమానులు నాయకులతో కలిసి కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అల్పాహారం అందించారు. అనంతరం కల్లూరు మండల ఆర్యవైశ్య సంఘం, కిష్టయ్య బంజర్, వీరబ్రహ్మేంద్ర నగర్, శాంతినగర్, అంబేద్కర్ నగర్, ఖాన్ ఖాన్ పేట, పసుపులేటి వీరరాఘవయ్య ఆధ్వర్యంలో కల్లూరు గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నందు వాకర్స్, క్రీడాకారుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తాలు, తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే జల్లేడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**విధుల పట్ల నిర్లక్షం వహించిన రఘునాధపాలెం ఏపియంపై చర్యలకు ఆదేశం**

**రఘునాధపాలెం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, తాలు లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు అకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని,





అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని, ధాన్యం శుభ్రపరిచే జల్లేడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాధపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్దం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోల చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్, అంజలి రైతులు, సంబంధిత అధికారులు తదితరులు వున్నారు.

---

# కారేపల్లి అంబేద్కర్ సెంటర్‌లో సీఐటీయు మేడే ఉత్సవం

**పాటిమీదిగుంపులో మే డే ర్యాలీ**

**ముఖ్య అతిథిగా బొంతు రాంబాబు**

**కారేపల్లి, మే 1, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండలంలో గురువారం మేడే సందర్భంగా వాడ వాడలా ఎర్ర జెండా పండగను ఘనంగా కార్మికులు నిర్వహించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను కార్మిక, కర్షకులు మండలంలో నిర్వహించారు. కారేపల్లి లో సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయాలు,విశ్వనాధపల్లి, బక్కలతండా, ఉసిరికాయలపల్లి, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగుంపు, మాధారం, గుంపెళ్ళగూడెం, మొట్లగూడెం, మాణిక్యారం, ఎర్రబోడు, గాదెపాడు, ఒడ్డుగూడెం,గాంధీనగర్, రేలకాయలపల్లి, చర్లపల్లి , మడెంపల్లి, బోడుతండా, చింతలతండా, తవిసీబోడు, గుడితండా గ్రామాల్లో మేడే సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఎర్రని తోరణాలతో అలకరించి ఎర్రజెండాను ఎగరవేసి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. పాటిమీదిగుంపులో ర్యాలీ, నిర్వహించగా బాజుమల్లాయిగూడెంలో మోటర్ సైకిల్ ర్యాలీ జరిపారు. ఈసందర్భంగా జరిగిన సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ మాట్లాడారు. సీపీఐ(ఎం) నాయకులు కరపటి సీతారాములు, కల్తి రామచంద్రయ్య, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, బందేలి, కె.ఉమావతి, ఇల్లంగి పిచ్చయ్య, పండగ కొండయ్య, కేసగాని ఉపేందర్, దాసరి మల్లయ్య, రేగళ్ల మంగయ్య, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి నర్సయ్య, సురభి కొండలు, వల్లభినేని మురళి, పాపినేని నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మన్, ఇస్మాయిల్, కేసగాని రాంమూర్తి, ఈసం సలీం, ఎజ్జు రత్నం, దారావత్ వినోద్, తేజావత్ చందర్, ఎరిపోతు భద్రయ్య, మన్నెం బ్రహ్మయ్య, శేరు లలితమ్మ,



పోతురాజు చందర్‌రావు, పుల్లయ్య, యనమగండ్ల రవిబాబు, కొండల్‌రావు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

**సీఐటీయూ ఆధ్వర్యంలో**

కారేపల్లిలో బిల్డింగ్ వర్కర్స్, హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ), గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో సినిమాహాల్ సెంటర్‌లో అధ్యక్షులు కేలోత్ రవి, ఫారెస్టు ఆఫీస్ సెంటర్లలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆరెల్లి శ్రీరాములు మేడే పతాకాన్ని అవిష్కరించారు. ఉసిరికాయలపల్లి సోలార్ ప్లాంట్ వద్ద మేడే ను జరిపారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు శనగ రాంబాబు, చిత్తలూరి వీరయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ముక్కా సీతారాములు, రాబోతు లాలయ్య, కేతిమళ్ల సారయ్య, ఆరెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మాధారం డోలమైట్‌లో...**

విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ మాధారం డోలమైట్ మైన్స్‌లో సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో వేరువేరుగా మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. యూనియన్ కార్యాలయాల వద్ద, మైన్స్ ప్రధాన గేటు వద్ద యూనియన్ జెండాలను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు జి.నర్సింహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, శ్యామ్‌లాల్, బాదావత్‌కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్య, వీరు, ఐఎన్‌టీయుసీ నాయకులు డీ.శ్రీరాములు, నరహరి తదితరులు పాల్గొన్నారు.

---

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించుకొనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం ఉదయం 8 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.

**మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు..**

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్రప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునికంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలనుసమకూర్చేందుకుప్రత్యేకప్రణాళికలురచిస్తున్నారు.

**క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు..**

ఖమ్మం జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న సింథటిక్ ట్రాక్ వల్ల క్రీడాకారులు మెరుగైన నైపుణ్యాలు మెలకువలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత క్రీడాకారులకు సింథటిక్ ట్రాక్ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుంది. శిక్షణకు వజ్రాయుధం లాంటి ఈ ట్రాక్ లక్షలాదిమంది క్రీడాకారులను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక ఉండే ఈ సింథటిక్ ట్రాక్ అరుదుగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో దీనిని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు అర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

**సింథటిక్ ట్రాక్ తో అద్భుత ప్రయోజనం..**

సింథటిక్ అథ్లెటిక్ నిర్మాణంతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు వేదిక కానుంది. అథ్లెటిక్ శిక్షణ మరియు పోటీకి మన్నికైన, స్థిరమైన మరియు సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉంటుంది. ఇది వేగవంతమైన సమయాలకు, గాయాల ప్రమాదాలను తగ్గిస్తుంది. సింథటిక్ ట్రాక్లు అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఉంటాయి, కనీస నిర్వహణ అవసరం మరియు వివిధ అథ్లెటిక్ కార్యకలాపాల కోసం రూపొందించబడతాయి. సహజమైన అథ్లెటిక్ ట్రాక్తో పోలిస్తే, సింథెటిక్ అథ్లెటిక్ ట్రాక్స్ అథ్లెట్ల కోసం మెరుగైన ఉపరితలాన్ని మరియు సౌకర్యాన్ని సింథటిక్ ట్రాక్ అందిస్తుంది.మట్టి ట్రాక్ లో ప్రాక్టీస్ చేసుకొని సింథటిక్ ట్రాక్ నందు పోటీలలో పాల్గొనినప్పుడు 1.5 %శీ% 2. సెకన్ల తేడాతో మెడల్స్ కోల్పోవటం జరుగుతుంది. అందువలన సింథటిక్ ట్రాక్ నందు అథ్లెటిక్స్ ప్రాక్టీస్ తప్పనిసరి. మట్టి ట్రాక్ నందు ప్రాక్టీస్ చేసుకొని జాతీయ స్థాయి నందు నేరుగా పాల్గొనటం వలన ప్రిలిమినరీ నందు బాగా చేసి ఫైనల్స్ అప్పుడు చేయలేక పతకము కోల్పోవటం జరుగుతుంది. అందువలన జిల్లా స్థాయి నుండి అథ్లెటిక్స్ యొక్క ప్రాక్టీస్ కొరకు సింథటిక్ ట్రాక్ తప్పనిసరి అయినది.అంతే కాకుండా సి.ఎం %జఖూ%-2024 లో జరిగిన క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయి లోనే అథ్లెటిక్స్ నందు మన సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఎక్కువ (12) బంగారు పతకాలు మన ఖమ్మం జిల్లా వాళ్ళు కావటం గమనార్హం. మన జిల్లా నుండి ఎక్కువ మంది అథ్లెటిక్స్ నందు జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి లో పతకములు సాధించుటకు సింథటిక్ ట్రాక్ ద్వారా అనేక అవకాశాలు మెరుగుపడతాయి..

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి**

**గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి**

**రఘునాధపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పల్లె దవాఖానా ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారి పట్ల సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం రఘునాధపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించనున్న వైద్య సేవలు, ఔషధ వివరాలను, గర్భిణులకు అందించు వైద్య సేవలు, రాబోయే వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, స్థానికంగా వచ్చే రోగాలు వాటి పై వైద్య సిబ్బంది చేపట్టే నివారణ చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, పల్లె దవాఖానలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించాలని, వారితో మమేకమై ప్రభుత్వపరంగా అందిస్తున్న వైద్య సేవలపై భరోసా కల్పించాలని, గ్రామ పరిధిలో ఉన్న గర్భిణీలు అనీమియాతో బాధపడకుండా ఐరన్ టాబ్లెట్లు విధిగా అందించాలని, ఏఎన్ఎంలు దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ఆనతరం 108 అంబులెన్స్ ను పరిశీలించి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు వారు ప్రాథమికంగా అందించే చికిత్స విధానం అడిగి తెలుసుకున్నారు. ఇంక ఏమైనా వసతులు, వైద్య అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీరు రోగులకు అందించే సహాయం ఎంతో విలువైనదని వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన క్రీడా వసతుల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**క్రీడల ద్వారా ఫిజికల్ ఫిట్ నెస్, మెంటల్ స్టేబిలిటీ లభిస్తాయి**

**వివి. పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వరంగ విద్యా సంస్థలలో అవసరమైన క్రీడా వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివి. పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ కేంద్రం ను సందర్శించారు. పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని, క్యాంప్ లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను పరిచయం చేసుకొని కలెక్టర్ వారితో కాసేపు సరదగా ఫుట్ బాల్ క్రీడ అడి స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు క్రీడలు ఇస్తాయని అన్నారు. ఫుట్ బాల్ ఆట మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుందని జట్టులో ఐక్యతను పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు ఎండ తీవ్రతను బట్టి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం సేవించాలని సూచించారు. విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చామని, గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేశామని అన్నారు. పూర్తిస్థాయిలో గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల పది రోజులలోపు మెదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు



**తిరుమలాయపాలెం, మే 1, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా మేడేను జరుపుకున్నారు. సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు కొమ్ము కొరివీరి జెండా ఆవిష్కరించారు. కొరివీరి మాట్లాడుతూ మేడే సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులందరూ ఐక్యతగా ఉండి కార్మిక చట్టాల ప్రకారం మన హక్కులను సాధించుపోవాలని, మన కార్మిక సమస్యలను మనమే పరిష్కరించుకుంటూ యూనియన్ ఐక్యత కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను రూపొందించిన అంబేద్కర్ గొప్పతనాన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షులు కొమ్ము కోరివీరి ఉప అధ్యక్షులు మాచర్ల సతీష్, కోశాధికారి ధరావత్ బాబు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా 139 వ మే డే ఉత్సవాలు




**పెనుబల్లి, మే 01 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రం వి.ఎం. బంజర్ సెంటర్ నందు గురువారం సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆనంద ఉత్సాహాలతో ఘనంగా మేడే ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా గుడి నుండి రింగ్ సెంటర్, హాస్పటల్ వరకు మరియు అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర ఎర్రని జెండాలు ఎగరవేసి, కార్మికులందరూ మే డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముందుగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠలావు చేశారు. సిఐటియు దిమ్మ దగ్గర జెండా ఆవిష్కరణ సీనియర్ సీఐటీయూ నాయకులు తాండ్ర రాజేశ్వర ఆవిష్కరణ చేశారు. హమాలీ యూనియన్ జండా ఆవిష్కరణలు మిద్దె స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, గుజ్జా వెంకటేశ్వర్లు ఎగరవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను కొప్పుల గోవిందరావు, మరొక జెండాను చందు, పెయింటర్స్ వర్కర్స్ జెండాను అంజి, మెకానిక్స్ యూనియన్ జండాను యూసెఫ్, సెంట్రింగ్ వర్కర్స్ జెండాను కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జెండాను గాయం తిరపతిరావు, చెమట విశ్వనాథం ఎగరవేశారు. మండలంలోని లంకపల్లి, సుందరయ్య కాలనీ, కొత్త లంకపల్లి, మండల పాడు, రామచంద్రరావు బంజరు, మండల పాడు క్రాస్ రోడ్, లంక సాగర్, టేకులపల్లి, బ్రహ్మలకుంట, ఉప్పలచిలక, ఎడ్ల బంజరు, పార్థసారథిపురం, భావనపాలెం, పెరికుంట, కొత్త కారాయి గూడెం, తుమ్మలపల్లి, గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి జండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠలావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమల్ల అరుణ ప్రతాప్, చెమట విశ్వనాథం, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, భూక్య ప్రసాద్, గుడిమెట్ల బాబు, చిలకా రామచంద్రుడు, పోతిని బుచ్చియ్య, వివిధ రంగాల కార్యకర్తల విరివిగా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లు రాక గగ్గోలు పెడుతున్న లబ్ధిదారులు

## ఇందిరమ్మ రాజ్యమంటే ఇంతేనా..?

## నచ్చిన వాళ్ళకే ఇండ్లు కేటాయింపులు

## పరిశీలించి న్యాయం చేయాలని వేడ్కోలు

## అర్హులకే ఇండ్లు ఇవ్వాలన్న లక్ష్యానికి తూట్లు



**కల్లూరు మే 01(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదలకు గూడు,నీడకి ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాల ప్రజలలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడంలో ముందుంటుంది. గతాన్ని పరిశీలిస్తే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో గాని ఎవరైతే అర్హులు ఉన్నారో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కి ఉంది.అదే సదుద్దేశంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వం గత 10 ఏళ్లలో నిరుపేదలకు ఇండ్లు లేక నానా అవస్థలు పడ్డారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకత కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను వేసి నిజమైన అర్హులను గుర్తించాలని సూచించింది.ఇందిరమ్మ మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి పార్టీలకు అతీతంగా ఎవరైతే అర్హులు ఉన్నారో వారికే ఇండ్లు కేటాయించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.కానీ ప్రస్తుతం మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో మంత్రి మాటలను బేకాతర్ చేస్తూ ఇష్టమొచ్చినట్లుగా వారికి నచ్చిన వారికి ఇండ్లు కేటాయిస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అర్హత జాబితాలో ఉండి తమకు ఇల్లు వస్తుందని తమ కష్టాలు తీరిపోతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిజమైన లబ్ధిదారులకు చుక్కెదురైంది. భూమి ఉండి సొంత భవనం కలిగిన వారికి ఇల్లు కేటాయిస్తూ అస్సలు ఇల్లు,భూమిలేని నిరుపేదలను వదిలేయడం ఇందిరమ్మ రాజ్యానికి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే అర్హత లేని వాళ్ళకి కేటాయించారని మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.పట్టణంలో తమ అనుచరులకు ఇల్లు రాలేదని ఇరువర్గాలు ఘర్షణ పడిన సంఘటన చోటుచేసుకుంది.ఇదే పరిస్థితి చిన్నకోరుకొండి గ్రామంలో ఏర్పడింది.దాదాపు 35 మంది ఇల్లు లేని నిరుపేదలున్నారని ఒక్కో ఇంట్లో మూడు కుటుంబాలు జీవిస్తున్నారని,గత వర్షాలకు గోడలు కూలి నిరాశ్రయ స్థితిలో ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకున్న కుటుంబాలను సైతం వదిలేశారని,చిన్నపాటి వర్షాలకు ఇల్లు కురుస్తూ చిన్న పిల్లలతో అవస్థలు పడుతున్న మాపై దయ చూపడం లేదని ఆవేదన చెందుతున్న దీనస్థితి గ్రామంలో కనబడుతుంది.ఒక్క చిన్నకోరుకొండి గ్రామమే కాకుండా మండలంలో దాదాపు ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు.ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పునః పరిశీలించి నిజమైన లబ్ధిదారుల జాబితాను ఎంపిక తయారు చేసే బాధ్యతను అప్పగిస్తే వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి వెళుతున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో జరుగుతున్న వ్యవహార శైలిని ఉన్నత అధికారులు,స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నారు.ఇదేనా..? ఇందిరమ్మ రాజ్యమంటే అంటూ తమ బాధను ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.





# అకాల వర్షంతో తడిసి ముద్దయిన వరి కల్లాలు

## అధికారుల అలసత్వం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాకం

## నడ్డి విరిగి రోడ్డున పడ్డ రైతన్న



**తిరుమలయపాలెం, మే 1, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో అకాల వర్షానికి తడిసి ముద్దైన వరి కల్లాలు. వరి రైతుల పరిస్థితి అగమ్య గోచర దుస్థితి. వరివేస్తే ఉరి అన్న సామెత ఇప్పుడు నిజమే అనిపిస్తుందని రైతులు తమ దీనగాథను వినిపిస్తున్నారు 500 రూపాయల బోనస్ కోసం 20 రోజుల నుండి పంటను కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచితే వరి ధాన్యం లోడు లారీ వెళ్లి నెలరోజులు అవుతున్నా ఇంతవరకు రాలేదు. అధికారుల నిర్లక్ష్యానికి కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి రోడ్డున పడ్డారు. ఇది ఇలా ఉండగా ఐకేపీ సెంటర్ లోనే కాటా వేసినా 500 రూపాయల డిమాండ్ లేకపోతే నేరుగా మిల్లులో అమ్ముకోండి అని చెబుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం, అధికారులు చివరి గింజ వారకు కొంటాము, రైతుని రాజు చేస్తాము అని ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రభుత్వము, కలెక్టర్ స్పందించి తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయవలసిందిగా రైతులు కోరుతున్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం



**కల్లూరు, మే 1 (ప్రజా జ్యోతి) :** కల్లూరు మినీ స్టేడియం నందు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించటం జరిగినది.ముఖ్య అతిథులుగా కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నెరజాదేవి ప్రభాకర్ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ,ఎస్బిఐ మేనేజర్ బి శ్రీరామ్ శ్రీరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వేసవి క్రీడా శిక్షణ ఏర్పాటు చేయటం పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప వరమని అటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు జన్మదినం సందర్భంగా పిల్లలు పెద్దలకి క్రీడాకారులందరికీ బిస్కెట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. ప్రజలందరికీ కలిసిమెలిసి మమేకంగా ఉండే నాయకుడు వసుమర్తికి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో కల్లూరు గేమ్స్ కమిటీ సభ్యులు వ్యాయామ దర్శకులు స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీరరాఘువయ్య బ్యాట్మెంటన్ కోచ్ గౌతమ్ రెడ్డి కబడ్డీ కోచ్ శ్రీనివాస్ కోచ్ నాగబాబు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కాంట్రా క్రాధాకృష్ణ ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్ ఉపాధ్యాయులు తిగుళ్ల వెంకటేశ్వరరావుసీనియర్ క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని సుమారుగా 150 మంది బాలబాలికలు సీనియర్ క్రీడాకారులు అందరు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**తిరుమలయపాలెం, మే 1, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామనికి చెందిని వీరబోయిన లింగయ్య ఇటీవల అనారోగ్యం బాధపడుతూ సర్జరీ చేయించుకోగా, మాజీ ఏమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచన మేరకు ఉప్పల్ ఏమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సిపారసుతో రూ 31,500/- మంజూరు కాగా బాదితునికి తన నివాసంలో గురువారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షలు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బాణాల బస్వా రెడ్డి, సౌడోజు రవీంద్ర చారీ, రంగాపురం రవి, జంపాల రమేష్, తిరుమలరెడ్డి, రవీందర్ రెడ్డి, మందుల ఎల్లయ్య, సామ బిక్షంరెడ్డి, కందాళ సురేందర్ రెడ్డి, పేర్ల సంపత్, పేర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి మహిళ మృతి

## కన్నతల్లి మరణించిందని విషయం తెలియక బిక్క మొహంతో దిక్కులు చూస్తున్న చిన్నారి రష్మిక



**సత్తుపల్లి మే1 ప్రజా జ్యోతి :** వైద్యం వికటించి మహిళ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి లో గురువారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణ పరిధిలోని ఎన్ వి ఆర్ కాంప్లెక్స్ సమీపంలో ఎస్.వి.సీ హాస్పటల్లో గత రెండు రోజుల క్రితం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పామర్తి జోత్స్న (22) పామర్తి జోత్స్న, మారేశ్వరరావు, దంపతులకు మొదటి కాన్పులో పాప రష్మిక జన్మించగా రెండోసారి ఇటీవల గర్భం దాల్చగా గర్భం ధారణ పరీక్షల నిమిత్తం పట్టణం లో ని ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు పరీక్షల నిమిత్తం రాగా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు జ్యోత్స్న ను పరీక్షించి గర్భసంచి లోని గర్భం నిలబడ లేదని, వెంటనే ఆపరేషన్ చేయాలని మీరు ఏ హాస్పిటల్ కి వెళ్ళిన ఫలితం ఉండకపోవచ్చు, మా ఎదురుగా ఉన్న హాస్పిటల్ లోకి వెళ్లి సర్జరీ చేయించుకుంటే జ్యోత్స్న కు ఎటువంటి ప్రమాదం ఉండదని నమ్మబలికి వెంటనే,సర్జరీ చేయించుకోవాలని సలహా ఇవ్వటంతో ఆ పక్కనే ఉన్న ఎస్ వి సి హాస్పిటల్ లో బుధవారం రాత్రి మొదటి విడత ఫీజు నిమిత్తం 40 వేల రూపాయలు చెల్లించి జాయిన్ అవ్వగా,బ్లడ్ తక్కువగా ఉన్నది బ్లడ్ ఎక్కించాలని బ్లడ్ ఎక్కించి బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో సర్జరీ నిర్వహించారు. మరుసటి రోజు గురువారం ఉదయం 11 గంటలకు వైద్యం వికటించటంతో ఆ మహిళ మృతి చెందింది. దీంతో ఖంగు తిన్న డాక్టర్ మృతదేహాన్ని ఒక గదిలో పెట్టి తాళం వేసి కనీసం బంధువులకు కూడా మృతదేహాన్ని చూపించకుండా పెద్దమనుషుల సమక్షంలో చర్చలు జరుపుతున్నారు. మృతురాలి వారి సొంత గ్రామం కోటపాడు నుంచి సుమారు 100 మంది బంధువులు రావడంతో ఆసుపత్రి పై దాడికి ప్రయత్నించగా హాస్పిటల్లో నిర్వాహకులు మరి కొందరు ప్రముఖులు కలిసి ఆసుపత్రిలో చర్చల పేరుతో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7 గంటల ఇప్పటివరకు వరకు కనీసం మృతదేహాన్ని భర్త కూడా చూపించకుండా భద్రపరచడం దారుణమని చర్చల పేరుతో కాలయాపన చేయటం ఏమిటని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహిళ మృతి పై పోలీసులకు ఫిర్యాదు..**

సత్తుపల్లి ప్రైవేట్ హాస్పిటల్ లో గురువారం ఉదయం మహిళ మృతి చెందగా బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఒంటి గంటకి ఫిర్యాదు చేయగా ఫిర్యాదు సేకరించిన పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆస్పత్రి వద్ద కు చేరుకొని శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్నారు.

**కన్నతల్లి మరణం తెలియక బిక మొఖం తో చిన్నారి..**

సత్తుపల్లి కి వైద్య సేవల నిమిత్తం తన కన్నతల్లితో ఆనందంగా వచ్చిన చిన్నారి రెండు సంవత్సరాల రష్మిక కన్నతల్లి మరణించిందని వార్త తెలియక దిక్కులు చూస్తూ బిక్క మొహంతో దుఃఖిస్తుంది. ఇది చూసిన బంధువులు కంటతడి పెడుతున్న ఆస్పత్రి నిర్వాహకులు మాత్రం మృతదేహాన్ని గదిలో పెట్టి గదికి తాళం వేసి నలుగురు కాపలాదారు ల్ని ఉంచటం దారుణమని చూసిన ప్రతి ఒక్కరు ఆస్పత్రి నిర్వాహకులపై విషమయం వ్యక్తం చేస్తున్నారు. కన్నతల్లి ని కట్టుకున్న భార్యను కడసారి చూసేందుకు ఉదయం నుంచి పడికాపులు పడేలాగా వ్యవహరించిన తీరును ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు.